వర్షానికి తడిసిన ధాన్యం

నల్లగొండ సిటీ : తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న పీడీ శేఖర్‌రెడ్డి

చిట్యాల, నవంబర్ 1 : మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం తడిసింది. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన పీడీ శేఖర్‌రెడ్డి

నల్లగొండ సిటీ : కనగల్ మండలంలో కురిసిన ఆకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని గురువారం డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి పరిశీలించారు. మండలంలోని జీ యడవల్లి, రామచంద్రాపురం, కురంపల్లి, పర్వతగిరి గ్రామాల్లో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ధాన్యం తడిసింది. ఏఓ అమరేందర్, ఏపీఎం సంకుహరి, డీటీలు జ్యోత్స్న, ప్రభాకర్ ఉన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి : సీపీఎం

చిట్యాల : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య, కత్తుల లింగస్వామి వేర్వేరుగా డిమాండ్ చేశారు. మండలంలోని చిన్నకాపర్తి, గుండ్రాంపల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని శుక్రవారం వారు పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మల్లం మహేశ్, అరూరి శ్రీను, లడే రాములు, కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, లొడే విష్ణుమూర్తి పాల్గొన్నారు.

క్రీడా పోటీలను ప్రారంభించిన జానారెడ్డి

హాలియాలో క్రీడలను ప్రారంభిస్తున్న జానారెడ్డి

హాలియా, నవంబర్ 1 : పట్టణానికి చెందిన రామానుజాచార్యులు ప్రథమ వర్ధంతి సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలను హాలియాలోని జడ్పీహెచ్‌ఎస్‌లో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సలహాదారుడు యడవల్లి నరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మలిగిరెడ్డి లింగారెడ్డి, చెన్ను వెంకటనారాయణరెడ్డి, కాకునూరి నారాయణగౌడ్ తదితరులున్నారు.

కృష్ణా వెనుక జలాల్లో గల్లంతైన వ్యక్తి మృతి

చందంపేట(నేరేడుగొమ్ము), నవంబర్ 1 : నేరేడుగొమ్ము మండలం వైజాగ్ కాలనీ సమీపంలోని కృష్ణా వెనుక జలాల్లో శుక్రవారం ఓ వ్యక్తి గల్లంతై మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలానికి చెందిన మహమ్మద్ పాష(40) స్నేహితులతో కలిసి బుధవారం మండలంలోని వైజాగ్ కాలనీ సమీపంలోని కృష్ణా వెనుక జలాల్లో సరదాగా గడిపేందుకు వచ్చాడు. మర బోటులో ప్రయాణిస్తుండగా ఈత కొట్టేందుకు నీటిలో దూకాడు. ఎంతకీ పైకి రాక పోవడంతో స్నేహితులు పోలీసులకు సమాచారం అందించారు. రెండ్రోజుల పాటు గాలించిన పోలీసులు మృతదేహం లభ్యం కాక పోవడంతో.. శుక్రవారం మరోసారి గాలింపు చర్యలు చేపట్టగా లభ్యమైంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ఏరియా దవాఖానకు తరలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

వేములపల్లి, నవంబర్ 1: మండలంలోని శెట్టిపాలెం గ్రామ శివారులో గురువారం రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి(33) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తున్నాడు. దీపావళి పండుగ సందర్భంగా బుధవారం సాయంత్రం మిర్యాలగూడ పట్టణంలోని అత్తగారింటికి భార్యపిల్లలతో వచ్చాడు. గురువారం ఉదయం వేములపల్లి మండలంలోని తిమ్మారెడ్డిగూడెంలో గల తన సోదరి ఇంటికి వెళ్లేందుకు బైక్‌పై బయల్దేరాడు. శెట్టిపాలెం శివారులోని నార్కట్‌పల్లి- అద్దంకి రహదారిపై గల లక్ష్మీగణపతి మిల్లు వద్దకు రాగానే శ్రీనివాస్‌రెడ్డి బైక్‌ను మిర్యాలగూడ నుంచి నల్లగొండకు వెళ్తున్న లారీ వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో శ్రీనివాస్‌రెడ్డికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా దవాఖానకు తరలించారు. భార్య మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశం తెలిపారు.

రేషన్ దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు

మిర్యాలగూడ, నవంబర్ 1 : డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లో రేషన్ దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంతో పాటు పది మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో 30 రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. రిజర్వేషన్ ప్రకారం షాపులు కేటాయించబడుతాయని, అర్హులు నిర్ధారిత రుసుము చెల్లించి ఈనెల 4 నుంచి 18వ తేదీ వరకు స్థానిక తాసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

శ్రీ యల్లమ్మ అమ్మవారి దేవస్థానము
దేవాదాయ - ధర్మాదాయ శాఖ
గ్రా॥ దర్వేశిపురం (పర్వతగిరి), మం॥కనగల్, జి॥నల్లగొండ.

టెండర్ కం-బహిరంగ వేలము ప్రకటన — తేది: 25.10.2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా పై దేవస్థానము వద్ద తేది:8-11-2024 శుక్రవారం రోజున మ॥గం॥1-00లకు నుండి ఈ క్రింద పేర్కొనబడిన వేలములు 2025-2026 (1) సం॥నకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో టెండరు కం-బహిరంగ వేలములు జరుపబడును. ఆసక్తిగలవారు పాటలో పాల్గొనవలసిందిగా కోరనైనది.

క్ర. సం	వేలము వివరములు	కాల పరిమితి 1 సం॥	డిపాజిట్ డబ్బు	టెండర్ షెడ్యూల్ ధర	రిమార్క్స్
1	కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు	తేది:1-01-2025 నుండి తేది:31-12-2025 వరకు	10,00,000-00	2000-00	NGB బ్యాంకులో డబ్బులు చెల్లించిన పిదప ఆ.ఉ. తీయబడును. ఏదేని జాతీయ బ్యాంకు నందు నల్లగొండ ( ) గ్రామము అకౌంట్ నెం.
2	లడ్డు, పులిహోర అమ్ముకొను హక్కు	తేది:1-01-2025 నుండి తేది:31-12-2025 వరకు	2,00,000-00	1000-00	
3	గాజులు & కిరాణం మానిటర్ షాపు	తేది:1-01-2025 నుండి తేది:31-12-2025 వరకు	1,00,000-00	1000-00	
4	మిఠాయి అమ్ముకొను హక్కు	తేది:1-01-2025 నుండి తేది:31-12-2025 వరకు	50,000-00	500-00	
5	దేవస్థానము వద్ద ఫోటోలు తీయుటకు	తేది:1-01-2025 నుండి తేది:31-12-2025 వరకు	20,000-00	500-00	

నోటు: డిపాజిట్ డి.డి.లు మాత్రమే స్వీకరించబడును. డి.డిలు కార్యనిర్వహణాధికారి శ్రీ యల్లమ్మ దేవస్థానము, గ్రా॥ దర్వేశిపురం పేరు మీద తీయవలెను.

శ్రీమతి అన్నెపర్తి సులోచన, సహాయ కమీషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ, నల్లగొండ — గ్రామ పెద్దలు — జల్లేపల్లి జయరామయ్య, కార్యనిర్వహణాధికారి, సెల్:9951999438

వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 90000 10884, 9949609848

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొర్రూర్ : 9182777638

దేశ సమైక్యతకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

కలెక్టరేట్‌లో సర్దార్ వల్లాభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, నవంబర్ 1 : దేశ సమైక్యత, సమగ్రత, భద్రతకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పటేల్ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. హౌజింగ్ పీడీ రాజ్‌కుమార్, ఏఓ మోతిలాల్ పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండల కేంద్రంలోని సర్దార్ వల్లాభాయ్‌పటేల్ విగ్రహానికి రైతు సంఘం మండల ప్రతినిధి చామల వెంకటరమణారెడ్డి అధ్వర్యంలో శుక్రవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, గూని వెంకటయ్య, పడాల రమేశ్, నిమ్మల కృష్ణమూర్తి, లోడంగి మహేశ్, సత్తయ్య, శ్రీను ఉన్నారు.

నీలగిరి : జిల్లా పోలీస్ కార్యాలయంలో వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఏఎస్పీ రాములునాయక్ పోలీసులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ రమేశ్, అడ్మిన్ ఆర్ఐ సంతోశ్ ఉన్నారు. 12వ బెటాలియన్‌లో పటేల్ చిత్ర పటానికి నివాళులర్పించారు.

పీఏసీఎస్ సిబ్బందిపై కలెక్టర్ సీరియస్

నకిరేకల్ : పట్టణ ప్రాథమిక సహకార సంఘం సిబ్బందిపై కలెక్టర్ ఇలా త్రిపాఠి సీరియస్ అయ్యారు. పట్టణంలోని చీమలగడ్డ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఎస్ఓ వెంకటేశ్వర్లు, డీసీఓ పాత్యానాయక్‌లతో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యంలో 44 శాతం తేమ ఉంటే ఎలా? ధాన్యం కుప్పలు, కుప్పలుగా ఎందుకు ఉంచారు? రైతులకు ధాన్యం ఆరబెట్టడంపై అవగాహన కల్పించరా? కొనుగోలు కేంద్రం నిర్వహణ అధ్వాన్నంగా ఉంది.. పరిస్థితి ఇలానే ఉంటే చీమలగడ్డ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రద్దు చేస్తామని ఆమె హెచ్చరించారు. తాటికల్, చీమలగడ్డ, నెల్లిబండ, మంగళపల్లి, గోరెంకలపల్లి పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల్లో ట్రక్ షీట్‌లలో ట్యాబ్ ఎంట్రీ ఆలస్యంగా చేస్తున్నారని సీఈఓ జగన్‌మోహన్‌రెడ్డిపై డీసీఓ పాత్యానాయక్ మండి పడ్డారు. వారి తాసీల్దార్ ఎస్‌కే జమీరొద్దీన్, వ్యవసాయ అధికారి ఎండీ జానిమియా, డీటీసీఎస్ జ్యోతి, బీటీఎం విక్రమ్, సెంటర్ ఇన్‌చార్జి నాగరాజు ఉన్నారు.

శాలిగౌరారం : మండల వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో పీఏసీఎస్ అధ్వర్యంలో చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం పరిశీలించారు. రైతులకు సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. ఆమె వెంట డీఎస్ఓ వెంకటేశ్వర్లు, డీఎం హరీశ్, డీసీఓ సత్యనాయక్, గోదాం ఇన్‌చార్జి భాస్కర్, తాసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, పీఏసీఎస్ సీఈఓ నిమ్మల అంజనేయులుగౌడ్ ఉన్నారు.

మిర్యాలగూడ : సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి : సబ్ కలెక్టర్

మిర్యాలగూడ, నవంబర్ 1 : ఈనెల 6 నుంచి నిర్వహించే సమగ్ర కుటుంబ సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. పట్టణంలోని ఏఆర్‌సీ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం నిర్వహించిన సబ్ డివిజన్ పరిధిలోని అధికారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశానికి 29 మంది సూపర్‌వైజర్లకు గాను 8 మంది మాత్రమే హాజరు కావడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. తాసీల్దార్ హరిబాబు, ఏడీఏ దేవ్‌సింగ్, మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, జడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రావు, డీటీడబ్లుఓ రాజ్‌కుమార్ తదితరులున్నారు.

వేములపల్లి : మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో ఎన్యూమరేటర్లకు కుటుంబ సర్వే సామగ్రిని ఇన్‌చార్జి తాసీల్దార్ కోటేశ్వరి, ఎంపీడీఓ శారదాదేవి అందించి మాట్లాడారు. మండలంలో మొత్తం 12 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 36,175కుటుంబాలకు గాను 54 మంది ఎన్యూమరేటర్లను, పర్యవేక్షణకు 6గురు సూపర్‌వైజర్లను నియమించినట్లు తెలిపారు. ఎంపీఓ లలిత, కార్యదర్శులు శ్రవణ్ ఉన్నారు.

మాడ్గులపల్లి : మండలంలోని కుక్కడం గ్రామంలో ఇంటింటి సర్వేలో భాగంగా తాసీల్దార్ పద్మ ఇండ్లకు స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో ఎంఎస్ఓ సులోచన, దామోదర్, పంచాయతీ కార్యదర్శి షకీరా బేగం పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలో నిర్వహించిన కుటుంబ సర్వేలో మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్ పాల్గొని పరిశీలించారు. తాసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీఓ జి.చిన మునయ్య పాల్గొన్నారు.

మునుగోడు : మండలంలోని చొల్లేడు గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన పత్రాలను ఎంపీడీఓ విజయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో ఇండ్లకు అతికించారు. సర్వేలో 81 మంది ఎన్యూమరేటర్లు, 10 మంది సూపర్ వైజర్లు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

చిట్యాల : మండలంలోని వెలిమినేడు, గుండ్రాంపల్లిలో జరుగుతున్న సర్వే పనులను తాసీల్దార్ కృష్ణ పరిశీలించారు.

రూరల్ మండలంలోని 10,560 91 ఎన్యుమరేటర్లు, 9 మంది మండల స్థాయి అధికారులను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎడమ కాల్వలో వ్యక్తి మృతదేహం

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 1 : నాగార్జున సాగర్ ఎడమ కాల్వలో శుక్రవారం వ్యక్తి మృతదేహం లభ్యమైంది. రూరల్ ఎస్ఐ పిల్లి లోకేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలం పరిధిలోని తక్కెళ్లపహాడ్ శివారు బండమీదిగూడెం గ్రామానికి చెందిన నారబోయిన హరికృష్ణ (36)త్రిపురారం మండలం పెద్దదేవులపల్లిలోని రెడ్డి ల్యాబ్‌లో జాబ్ చేస్తున్నాడు. గురువారం తన బైక్‌పై విధులకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో హరికృష్ణ తండ్రి వెంకటయ్య శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కుమారుడి మిస్సింగ్‌పై ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు శుక్రవారం హరికృష్ణకు సంబంధించిన బైక్, చెప్పులు వేములపల్లి మండల కేంద్రం శివారు సాగర్ ఎడమ కాల్వ వద్ద గుర్తించి, అచూకీ కోసం కాల్వ వెంట వెతికారు. ఈ నేపథ్యంలో నేరేడుచర్ల మండలం మేడారం గ్రామం వద్ద ఎడమ కాల్వలో మృతదేహం లభించగా హరికృష్ణగా గుర్తించారు. పోస్టుమర్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా దవాఖానకు తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు.

లైంగికదాడికి యత్నించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి : పరుశరాములు

వేములపల్లి, నవంబర్ 1 : మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో మహిళపై లైంగికదాడికి యత్నించిన కాంగ్రెస్ నాయకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమడాల పరుశరాములు అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు.

స్వాములకు అన్నదానం

హాలియా, నవంబర్ 1 : నేటి నుంచి డిసెంబర్ 12 వరకు హాలియాలో అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం, హనుమాన్ శక్తి జాగరణ సమితి ఆధ్వర్యంలో 41 రోజుల పాటు అయ్యప్ప, ఆంజనేయ, శివ స్వాములకు అన్నదానం చేయనున్నట్లు పట్టణానికి చెందిన మోహన్‌రావు, రాయప్రోలు మురళీశర్మ గురుస్వాములు శుక్రవారం తెలిపారు. స్థానిక సీతారామాంజనేయ స్వామి ఆలయంలో మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

బీసీ గర్జనను విజయవంతం చేయాలి : వెంకటేశ్వర్లు

హాలియా, నవంబర్ 1 : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 3న మిర్యాలగూడెంలోని ఎస్ఎస్పీ గ్రౌండ్‌లో నిర్వహించే బీసీ గర్జన సభను విజయవంతం చేయాలని సంఘ నాయకులు జవ్వాజి వెంకటేశ్వర్లు, నల్లగొండ సుధాకర్ కోరారు. హాలియా విశ్రాంతి ఉద్యోగుల భవనంలో శుక్రవారం సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు.

ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

మునుగోడు, నవంబర్ 1 : ఏఐటీయూసీ 105వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, ఆయా కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండల కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏఐటీయూసీ 105వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. నాయకులు లక్ష్మీపతి, నరసింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్ద నర్సింహ, కార్యదర్శి అమీర్, లచ్చయ్య పాల్గొన్నారు.

'చలో నల్లగొండ' కర పత్రం ఆవిష్కరణ

మునుగోడు, నవంబర్ 1 : షెడ్యూల్ కులాల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నవంబర్ 3 నల్లగొండలో నిర్వహించే మాల ఉద్యోగుల స్వాభిమాన సభకర పత్రాలను మండల కేంద్రంలో శుక్రవారం సంఘం నాయకులు ఆవిష్కరించారు. మండలాధ్యక్షుడు చలిచీమల యాదగిరి, బెల్లపు శివరాజు, భేరి రవీందర్, రెడ్డి మల్ల యాదగిరి, గుంటక కృష్ణయ్య, సైదులు, నాగరాజు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

మునుగోడు, నవంబర్ 1 : డీవైఎఫ్ఐ 44వ ఆవిర్భా దినోత్సవాన్ని మండల పరిధిలోని కల్వకుంట్ల గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కట్టా లింగస్వామి హాజరై జెండాను ఎగురువేశారు. కార్యక్రమంలో నాయకులు కట్టా చిన్న లింగస్వామి, కట్టా అంజనేయులు, పగిళ్ల మధు, చికురి భిక్షం, కట్ట వెంకన్న, కుక్కల మహేశ్, పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితమే మెస్ చార్జీల పెంపు

హాలియా, నవంబర్ 1 : ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే గురుకుల, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని సంఘ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేశ్ అన్నారు. హాలియాలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

నర్సింహారెడ్డి దంపతులకు మంత్రి నివాళి

కేతేపల్లి, నవంబర్ 1 : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అడ్వకేట్ బొబ్బల నరసింహారెడ్డి- సరోజ దంపతుల మృత దేహాలకు శుక్రవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నివాళులర్పించారు. మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన వీరి అంత్యక్రియల్లో ఆయన పాల్గొన్నారు. ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, నాయకులు దైద రవీందర్, కె.శ్రీనివాస్‌యాదవ్, గుత్తా మాధవరెడ్డి, బొజ్జ సుందర్, తదితరులు ఉన్నారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కూడా నరసింహారెడ్డి దంపతులకు నివాళులర్పించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.ప్రదీప్‌రెడ్డి, నాయకులు కె.సైదిరెడ్డి, వి.చేతన్‌కుమార్ ఉన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి : వెంకటస్వామి

నీలగిరి, నవంబర్1 : వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో అర్హులైన అధ్యాపకులు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని సీపీఎస్ అధ్యాపకుడు డా.కొలిపాక వెంకటస్వామి కోరారు. పట్టణంలోని పలు విద్యాలయాల్లో శుక్రవారం ఆయన పర్యటించి మాట్లాడారు. నరసింహారావు, సైదులు, యాదగిరి, ఎన్.సైదులు, నరసింహ, చంద్రశేకర్, యాదగిరి, అనితకుమారి, ఆనంద్, రవి ఉన్నారు.

గంథం ఊరేగింపు

రామగిరి, నవంబర్ 1 : నల్లగొండలోని ఓల్డ్ చౌరస్తాలో గల హజరత్ ఖాజా ఖాదర్ దర్గా గంథం ఊరేగింపును గురువారం రాత్రి ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం గ్యార్మీ పండుగ చేశారు. కరీం ఖాన్(అబ్బు), దర్గా అధ్యక్షుడు అదిల్, మజర్ అలీఖాన్, సద్దాం హుస్సేన్, హమీద్ అలీ అన్సారీ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

చిట్యాల, నవంబర్ 1 : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో నూతనంగా ఎంపికైన ఏడుగురు ఉపాధ్యాయులను గ్రంథాలయ సమాచార కేంద్రం ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. కార్యక్రమంలో గరిషె అంజయ్య, వెల్లంకి లక్ష్మనాచారి పాల్గొన్నారు.

గుడిసె దగ్ధం

చిట్యాల, నవంబర్ 1 : మండలంలోని వెలిమినేడుకు చెందిన ఎర్ర శమంత పూరి గుడిసె ప్రమాదవశాత్తు గురువారం దగ్ధమైంది. శమంత వ్యక్తిగత పని నిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో మంటలు చెలరేగి గుడిసె పూర్తిగా దగ్ధమైందని ఆమె తెలిపింది. బాధితురాలికి ప్రభుత్వం తరుపున తక్షణ సాయంగా రూ.10వేలను తాసీల్దార్ కృష్ణ అందించగా.. అంతటి పారిజాత నర్సింహ రూ.5వేలు అందించారు.

వట్టికోట జయంతి

శాలిగౌరారం, నవంబర్ 1 : గ్రంథాలయ రూపకర్త, ప్రముఖ కవి వట్టికోట ఆళ్వార్ స్వామి జయంతిని మండలంలోని మాదారం కలాన్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి నివాళులర్పించారు. నోముల శ్రీనివాస్, అబ్దుల్ జాని, రామచంద్రయ్య, ప్రభాకర్, ఎస్ గౌడ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

మెస్‌చార్జీల పెంపు హర్షణీయం : టీఎస్‌యూటీఎఫ్

రామగిరి, నవంబర్ 1 : మెస్, కాస్మొటిక్ చార్జీల పెంపు హర్షణీయమని టీఎస్‌యూటీఎఫ్, ఐక్య గురుకులాల వేదిక శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. విద్యార్థులకు సమత్యుల, పౌష్టికాహారం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపింది.

స్నేహితురాలి కుటుంబానికి ఆర్థికసాయం

చిట్యాల, అక్టోబర్ 1 : మండలంలోని పేరెపల్లి గ్రామానికి చెందిన బండ్ల రాధ తండ్రి మల్లేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆమెతో పాటు వెలిమినేడు జడీపహెచ్‌ఎస్‌లో పదో తరగతి కలిసి చదివిన మిత్రులు రూ.31లు జమ చేసి శుక్రవారం అందించారు. కార్యక్రమంలో అరూరి శ్రీశైలం ప్రజాపతి, షేక్ జహంగీర్, మధ్యపురి శ్రీశైలం, ఉయ్యాల శివ, మంకాల మహేశ్, పులిపల్పుల శంకర్ పాల్గొన్నారు.

దీపావళి సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును హైదరాబాద్‌లో కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, చిరుమర్తి లింగయ్య, పైళ్ల శేఖర్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

ఘనంగా దమ్మ దీపోత్సవం

దీపాలతో బౌద్ధ అభిమానులు

నందికొండ, సెప్టెంబర్ 1 : నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో అంతర్జాతీయ స